1.5.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 18 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

ఉచిత

సిటిజన్స్ క్లబ్ కంప్యూటర్ శిక్షణ

On Advanced Courses

DCA, PGDCA, DTP, FOXPRO, AUTOCAD, C & UNIX

Batches Starts from : 1st, 13th May, 21st May, 28th May

Through

ACADEMY OF COMPUTER SCIENCES

16/1084, 1st FLOOR, SAIBABA COMPLEX, TRUNK ROAD, NELLORE

Join ACS - where your future begins...

# బిజెపి తామరాకుపై తెలుగుదేశం నీటిబొట్టు!

జాతీయ రాజకీయాలలో తెలుగుదేశం నిర్వహించవలసిన పాత్ర గురించి ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన అవగాహనకు రాలేక పోతున్నాడు - చంద్రబాబు నాయుడు. యునైటెడ్ ఫ్రంట్ వున్నంత కాలం ఆయన ప్రభ దేదీప్యమానంగా వెలిగింది; ఏది చెప్తే అది జరిగింది; ఎక్కడ సందు దొరికితే అక్కడ వ్రేలు పెట్టి, జాతీయ నాయకత్వం స్థాయిలో తానున్నానని ప్రదర్శించు కొనేందుకు వీలు చిక్కింది. ఇప్పటి పరిస్థితి అందుకు భిన్నం. బిజెపి ప్రభుత్వాన్ని సమర్థించడానికి నిర్ణయించు కున్నప్పటి నుంచి దొంగకు తేలుకుట్టినట్లు వుండి పోవలసి వస్తోంది. తన పన్నెండు మంది ఎమ్పీలు లేకుంటే వాజ్‌పేయి ప్రభుత్వం నిలవదన్న సంగతి లోకానికంతా తెలుసు. కాని తాను బిజెపికి దగ్గరగా జరగడం లేదని లోకమంతా గుర్తించాలని తపన పడ్తున్నాడు చంద్రబాబు. పాపం ఆయన్ను చూస్తే జాలేస్తోంది.

బిజెపితో పేచీ పెట్టుకునే ధైర్యం లేదు. అది రెండు రకాల నష్టం. మొదటిది - కేంద్రం నుంచి తనకు నిధులు రావు; పైగా, తాను దారి మళ్లించిన కేంద్ర నిధులపై విచారణ వస్తే ఇరుక్కపోతాడు. డిఎంకె కరుణానిధి వలె తనూ రాజకీయంగా కూడా ఇబ్బంది పెట్టే ప్రమాదం వుంది.

ఇంకొక ప్రక్క బిజెపిలో తన దాయాది - డాక్టర్ వెంకటేశ్వరరావు వున్నారు. తానే మాత్రం సందు చూపించినా, లోపలకు దూరిపోయి, తన ఎమ్పీలను ఎగరేసుక పోతాడు. పివి. నరసింహారావు హయాంలో ఉపేంద్రాదులు చేసిందదే కదా! అదే జరిగితే ఇక తాను ఢిల్లీకి పోవలసిన పనే వుండదు; దాని ప్రభావం ఎమ్మెల్యేలపైనా పడుతుంది.

ఇన్ని సమస్యలుండ బట్టే బిజెపికి మద్దతు ఇచ్చారు చంద్రబాబు. కానీ అది కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. ఆ కారణంతో కమ్యూనిస్ట్ మిత్రులు - శత్రువులుగా మారిపోయారు. ముస్లిం సోదరులూ దూరమై పోతున్నారు; లౌకిక భావాలు కల్గిన వారంతా చంద్రబాబు పట్ల పెదవి విరుస్తున్నారు; స్వంత పార్టీలోని మైనారిటీలు బెదరింపులకు దిగుతున్నారు. ఏడాదిలో ఎన్నికలు జరగనున్నప్పుడు ఈ పరిణామాలన్నీ ప్రమాద హేతువులే! పైగా వీటిని ఆసరా చేసుకొని కాంగ్రెస్ పార్టీ చురుకుదనం సంతరించు కొంటున్నది. పార్లమెంట్ ఎన్నికల్లోనే పునరుజ్జీవం పొందిన కాంగ్రెస్ పార్టీ వీటి కారణంగా అసెంబ్లీ ఎన్నికలనాటికి మరింత బలపడితే అసలుకే మోసం వచ్చేస్తుంది.

బిజెపికి జై అన్న ఒక్కమాటకు ఇన్ని చిక్కులు వచ్చి పడ్డాయి. అందువల్ల జాతీయ రాజకీయాలలో ఆచి తూచి అడుగేసేందుకే నిశ్చయించు కున్నాడు ముఖ్యమంత్రి. బిజెపి ప్రభుత్వంలో తెలుగుదేశం ఎమ్పీలను మంత్రులుగా చేయడం కాని; బిజెపితో కలిసి ఉప ఎన్నికల్లో పోటీ చేయడం కాని; బిజెపి మిత్రపక్షంగా గుర్తింపు పొంది వారి

తొరవ 7వ పేజీలో

## కరెంట్ షాక్ తగిలించబోతే...

విద్యుత్ కార్మికుల సమ్మె విరమణ - తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టను ఆకాశానికి ఎత్తేసింది. ఈ సమ్మె ఇట్లా పరిణమిస్తుందని కార్మికులే కాదు - చివరకు చంద్రబాబు కూడా వూహించి వుండడు. విద్యుత్ సంస్కరణల బిల్లు ప్రజా వ్యతిరేకమైనదని నిరూపించి ప్రభుత్వం పరువు తీయడానికి వురవురలాడు తుండిన ప్రతిపక్షాలు దీనితో నీరస పడిపోయాయి. చంద్రబాబు చాలా తెలివైన వాడని; రాజకీయ టక్కుటమార విద్యలన్నీ ఔపోసన పట్టినవాడని; తన వంటికి మట్టి అంటకుండా ఎదుటి వాడిని బురదలో ముంచగల చతురుడని అందరికీ తెలిసిన సంగతేకాని - ఆయనలో ఆ విద్యలు ఇంత గొప్పగా పండిపోయి వున్నాయన్న నిజం విద్యుత్ బిల్లు ఆమోదింపబడే వరకు అర్థం చేసుకోలేక పోయారు ప్రతిపక్ష నేతలు.

**విద్యుత్ సమ్మె విరమణతో చంద్రబాబు విలువ పెరిగింది!**

విద్యుత్ బిల్లుతో చంద్రబాబుకు కరెంట్ షాక్ ఇవ్వాలని తలపెట్టారు వారు; చివరి కొచ్చేసరికి రివర్స్ కరెంట్ పాసై తమనే దెబ్బతీసింది.

విద్యుత్ కార్మికుల సమ్మె పట్ల ఇటు ప్రజలలో, అటు కార్మికులలోనూ స్పందన రాలేదు. కేవలం ఒక ఒక యూనియన్ మాత్రం సమ్మెకు దిగింది. సగం మంది కార్మికులు వారి పిలుపును పట్టించు కోకుండా పనులకు హాజరైనారు. ఇంజనీర్లు ఎవరూ సమ్మె జోలికి వెళ్లలేదు. ఇంకొక ప్రక్క చంద్రబాబు పోలీసును, సిఆర్‌పిని రంగంలోకి దింపి యుద్ధ వాతావరణం సృష్టించాడు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క సబ్ స్టేషన్‌లోనూ సమ్మె కారణంగా విద్యుత్ సరఫరా ఆగే పరిస్థితి ఏర్పడకుండా

తొరవ 7వ పేజీలో

Dr. C.V.RAMAN ENGLISH MEDIUM SCHOOL

Saraswathi Nagar, Nellore - 3. Ph: 328977.

Dr. C.V.RAMAN ENGLISH MEDIUM SCHOOL is introducing a new Activity based education programme for the academic year 1998-99 with the following special features.

ADMISSION TEST ON 10-05-'98 AT 9 A.M. IN OUR SCHOOL CAMPUS.

Compulsory
☆ English conversation
☆ Physical exercises
☆ Scientific and literary activities

Remedial
☆ Maths Phobia elimination
☆ Extra classes for backward students

Optional
☆ Computer education
☆ Karate/Yoga
☆ Music, Dance etc.,

Infrastructural
☆ Upgraded Reading Room cum Library
☆ Dining facility

IN VIEW OF NEW SYLLABUS, REGULAR CLASSES FOR X STANDARD WILL COMMENCE ON 14-05-'98

With the unique backing of our own Dr. C.V.Raman Jr. College, we are the best equipped to cope with the revised syllabi

Roopa ads. Ph:323485.

# లంచాలు తినమరిగిన అధికార్లవల్లే నెల్లూరు జనం నీళ్లకోసం అల్లాడుతున్నారు!

నెల్లూరు ప్రజలు మంచినీటికై అల్లాడి పోతున్నారనే విషయం చర్చించేందుకు 27తేది ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకొని, నీటి సమస్యను గుర్తించక పోవడం అధికార్ల బాధ్యతా రాహిత్యమని తేల్చి, ఇళ్లకు వెళ్లారు. వివేకానందరెడ్డి మాట్లాడుతూ వేసవి రాకమునుపే నీటి సమస్య విషయమై ప్రత్యేక సమావేశం జరిపి తగిన చర్యలు తీసుకో మన్నాను. కాని అధికారులు స్పందించలేదు; వేసవి మొదలైన తొలి రోజుల్లో ఇంతటి నీటి సమస్య ఎదుర్కోవడానికి అధికార్ల వైఫల్యమే కారణమన్నారు. టౌన్‌లోని అన్ని ప్రాంతాల్లో మోటారు కనెక్షన్లను మే 1తేది నాటికి కట్‌చేసి ప్రజలకు సక్రమంగా నీరు అందించండి; మోటార్లను సీజ్ చేయండి, అని ఆదేశించారు ఛైర్మన్. సందట్లో సడేమియాగా స్వతంత్ర సభ్యుడు షఫీ మునిసిపల్ ఛైర్మన్‌ను ఉద్దేశించి ఒక చెణుకు విసిరారు. కాని ఆ మాటకు ఛైర్మన్‌కన్నా, మునిసిపల్ వైస్ ఛైర్మన్‌కు విపరీతమైన కోపం వచ్చేసింది. మునిసిపాలిటికి దమ్ముంటే ప్రజలందరికీ సక్రమంగా నీటిని సరఫరా చేయాలి; వట్టి మాటలు అనవసరం. ముందుగా మునిసిపల్ అధికారులు, నాయకుల ఇళ్లకు వున్న మోటారు కనెక్షన్లను తొలగించి ప్రజల వద్దకు వెళ్లాలంటూ సమావేశం నుంచి విసురుగా లేచి వెళ్లిపోయారాయన. హరనాథపురం, భక్తవత్సల నగర్, అరవిందనగర్, వేదాయపాళాలలో నీటి సమస్య ఉందని ఇంజనీరింగ్ అధికారులు, తెల్పారు. బావుల్లో నీరు తగ్గడం, మోటారు కనెక్షన్లు అధికం కావడం, విద్యుత్ మోటార్ల రిపేర్ల వల్ల నీటి సమస్య ఏర్పడినట్లు చెప్పారు.

రిపేర్ల కోసం ఒకే ఒక మెకానిక్‌షాపు వద్ద పడివున్న మునిసిపల్ మోటర్లను వెంటనే మునిసిపల్ కార్యాలయానికి తీసుకరమ్మని ఎలక్రికల్ ఎ.ఇ. చక్రవర్తిని ఛైర్మన్ కోరారు.

**మునిసిపల్ సమావేశంలో ఛైర్మను, కౌన్సిలర్లు కలిసి కనిపెట్టిన "కొత్త సత్యం"**

హరనాథపురంలో 6.5 లక్షల రూపాయల ఖర్చుతో మెయిన్ పైపు లైను వేయించాలని, పొదలకూరు రోడ్డు, రాయపు హరిజనవాడ, వెంకటేశ్వరపురాల్లో చెడిపోయిన మోటార్లను వెంటనే రిపేరు చేయించాలని ఛైర్మన్ ఆదేశించారు. మునిసిపాలిటీ సరఫరా చేస్తున్న నీటిలో బ్లీచింగ్ కలుపక పోవడానికి కారణమేమిటని సంబంధిత అధికారిని ప్రశ్నించారాయన. మునిసిపల్ అధికారులు జీతాలు, గీతాలు తీసుకోవడానికే పరిమితమై పోయారు తప్ప, ప్రజా సమస్యలపై అసలు స్పందించడమే లేదు. నెల్లూరు మునిసిపాలిటీలో పని చేసేందుకు ఎక్కడెక్కడి నుండో సోమరికట్ట వచ్చి చేరి వుంది. పది మంది ముందు నిలబెట్టి తిట్టినా తలలు వంచు కొంటారు తప్ప, రోషం మాత్రం రావడం లేదీ అధికారులకు. సిగ్గులేని జాతి!

### కోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు రెడీ

పెంచలకోనలోని పెనుశిల నరసింహ స్వామికి మే 8తేది నుండి 13తేది వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నెల్లూరు ఆర్డీఓ ఎస్. ఆరోగ్యం చెప్పారు. 25తేదీ ఆర్డీఓ ఆఫీసులో వివిధ శాఖాధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసి 64 బస్సులు నడుపుతుందని; కడప, రాజంపేటల డిపోల నుండి కూడాప్రత్యేక బస్సులు వస్తాయన్నారు. మంచినీటి సమస్య ఏర్పడకుండా నెల్లూరు మునిసిపాలిటి ట్యాంకర్లను పంపాలన్నారు. ఆదూరుపల్లి - పెంచలకోనల మధ్య లారీల్లో ప్రజలు పయనించకుండా రవాణా శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంబులెన్స్, జనరేటర్‌లు సిద్ధంగా వుంచాలని సలహా యిచ్చారు. డిఎస్పి

తరువాయి 11వ పేజీలో

## సణుగుడు

*** జర్నలిస్టుల్లో చెదపురుగులు!**

నెల్లూరు జర్నలిస్టులు ఆగాలుంగా వీధిన పడుతున్నారు; రచ్చకెక్కుతున్నారు; భ్రష్టుపట్టి పోతున్నారు. యూనియన్ రాజకీయాల మురికి కంపు అందరికీ చుట్టుకొంటూంది. యాజమాన్యాల నుంచి వచ్చే ఒత్తిళ్లను తట్టుకోవడానికి, ఉద్యోగ భద్రత పొందడానికి ఏర్పడిన యూనియన్లు - హైదరాబాదు, ఢిల్లీలలో ఒకరిద్దరు దగుల్బాజీ నేతల పదవీ భోగానికి వుపకరణాలుగా మారిపోవడంతో, వాటి కోసం జరిగే ఎన్నికలూ అదే స్థాయికి దిగజారి పోతున్నాయి. ఎన్నికల్లో గెల్చి, ముఖ్యమంత్రి, మంత్రులను బెదరించి బ్రతకడం ఆ నేతలకు వృత్తి అయిపోయింది. జర్నలిస్ట్ యూనియన్ పెద్దలుగా చలామణి అయ్యే ఒక్క ప్రబుద్ధుడికీ పెనా పట్టుకొనే పనే వుండడం లేదు; వారి పత్రికలూ ప్రజలు చదువరు; కానీ పాత్రికేయులందరి పైనా వారిదే పెత్తనం. చంద్రబాబు నాయుడు మరీ జాస్తిగా చెడగొడ్తున్నాడు. వీరిని! తన గురించి పత్రికల్లో చెడు వార్త రాకుండా చూస్తారను కొంటే చాలు - ఇంటల్లుళ్లకంటే అధికంగా మర్యాదలు చేస్తున్నాడు. ప్రజలు చదివే పత్రికల్లోని పాత్రికేయులు ఆ సందు చూసుకొని కోట్లకు పడగలెత్తు తుంటే - చదివించే పత్రికల్లో వుద్యోగాలు దొరకని దగాకోరులు ఇట్లా సంఘాలు పెట్టి, తమ పబ్బం గడుపుకొంటున్నారు.

వారు, వీరనే పేర్లు అనవసరం - అందరూ అందరే; అందరి బుద్ధి నీచమైనదే. వారికి సరే - పదవులు కావాలి; జిల్లాలో వుండే జర్నలిస్టులకు యూనియన్ల వల్ల ఏమి లాభం వుంది? ఎందుకు పనికి వస్తున్నాయవి? వారి కోసం జిల్లాల్లో వుండే జర్నలిస్టులు తన్నుకోవ డావడమెందుకు? పత్రికల మధ్య పోటీ పెరిగిపోయిన తర్వాత జిల్లా రిపోర్టర్లది గాడిద చాకిరీ అయిపోయింది! వార్తా సేకరణలో సృజనాత్మకత, పరిశోధనాసక్తి, విమర్శనాత్మకం అంతర్ధానమై - పాయంత్రమయ్యే సరికి ఎన్ని వార్తలు, ఎన్నిలైన్లలో వ్రాసిందీ లెక్క చూసుకొనే దుస్థితిలో పడింది జర్నలిజం. ఏదో ఒకటి వ్రాసి పేజీలు నింపకుంటే

**శైలేంద్ర**

యాజమాన్యం వూరుకోదు. అట్లని ఏదంటే అది వ్రాసినా సమస్యలే! పెద్ద మొత్తంలో అడ్వర్‌టైజ్‌మెంట్‌లు ఇచ్చేవారి మీద పొరపాటున ఒక విమర్శ వస్తే అదేదో మహాపరాధమైనట్లు తప్పు పడుతున్నాయి. యాజమాన్యాలు. జర్నలిస్టును ఏడ్పించానికి - ఒక లీగల్ నోటీసు ఇచ్చేస్తే చాలు ఇప్పుడు; ఆ పాత్రికేయుడ్ని ప్రక్క క్షణం పీకిపారేస్తున్నారు యజమానులు. రాజకీయ రౌడీల నుంచి వచ్చే బెదరింపుల నుంచి సైతం రక్షణ లేదు - జర్నలిస్టులకు. వార్తలు వ్రాస్తే వచ్చే చిక్కులు ఎవరికి వారు ఎదుర్కోవలసిందే తప్ప. యాజమాన్యం నుంచి రక్షణ రావడం లేదు. ఇన్ని రకాల వేధింపులు, ఒత్తిడుల మధ్య ఉద్యోగం

తరువాయి 7వ పేజీలో


# శ్రద్ధాంజలి



నా ధర్మపత్ని

## శ్రీమతి ఆనం సరోజనమ్మ

16.4.1998 తేది గురువారం హైదరాబాదులో పరమపదించింది. ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

**పెద్దకర్మ**

6.5.1998 తేది బుధవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (ఏ.వి. కాలేజి ప్రక్కన) దోమలగూడా, హైదరాబాదు నందు జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఆనం చంద్రశేఖర రెడ్డి

కుమారుడు - కోడలు
ఆనం ఉమేష్‌కుమార్ రెడ్డి - రజిత

కుమార్తె - అల్లుడు
టి. సరిత - టి. కృష్ణసుధాం

మనుమరాళ్లు : రుత్విక, నివృతి, త్రినతి

# నెల్లూరు ముచ్చట్లు

**విదూషకుడు**

## ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఈ రోజు (1తేది) రాపూరులో హెలికాప్టర్ దిగాడు. గిరిజనులకు అప్పు పత్రాలు పంచాడు. జన్మభూమి ఆకస్మిక తనిఖీలు చేశాడు; రెండు చేట్ల పలుగు, పార పట్టుకొని ఫోటోలకు ఫోజులిచ్చాడు. ముఖ్యమంత్రి పర్యటనలో పెత్తనమంతా రాపూరు ఎమ్మెల్యే అనుంగు శిష్యుడైన ఒక తెలుగు పేరిడిదట. అతడికి, ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అవినాభావ సంబంధం వుందని జగమంతా తెలుసు. అటువంటి స్మగ్లర్ గ్రామానికి సిఎం వెళ్ళి, మర్యాదలు స్వీకరించి వెళ్లడం ఎంత నీచం?

ఎండకు భయపడి త్వరగా వెనక్కుమళ్లి, రాపూరుకు తిరిగి వచ్చి, అక్కడి ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి, పరిశుభ్రత పాటించనందుకు డాక్టర్లను తిట్టి, హెలికాప్టర్ ఎక్కేశాడు సిఎం. ఆయన సందర్శించకుండా ఎగ్గొట్టిన గ్రామం - పాపకన్ను జయచంద్రశేఖరరెడ్డిది. సిఎం తన వూరికి రాకపోవడానికి కారణం మంత్రులు, అధికారులేననే కోపంతో - జనం ఎదుటే వారిని బండ బూతులు తిట్టేశాడాయన. మంత్రి ఎంత బ్రతిమలాడినా హైవేలోకి వెళ్లిపోయిన ఆయన మాటల ధోరణి తగ్గలేదు. పాపం - అధికారుల ముఖాలు ఎండకంటే అధికంగా, ఈ తిట్లకు నల్లగా మాడిపోయాయి.

## జనార్ధనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి బాపట్ల, ఎమ్పీ శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి రేపు(2తేది) నెల్లూరు వస్తారు. సాయంత్రం 3 గంటలకు ఇందిరాభవన్‌లో డిసిసి సర్వ సభ్య సమావేశం. 3తేది వెంకటగిరి పల్లెలు పరామర్శించి 4తేది హైదరాబాద్ వెళ్తారు.

## పి. జనార్ధనరెడ్డి

సిఎల్‌పినేత శ్రీ పి. జనార్ధనరెడ్డి 2తేది నెల్లూరు వస్తున్నారు. పెళ్లి అంటెడెన్స్ స్వకార్యం; ఇందిరాభవన్ సభలో పాల్గొనడం స్వామి కార్యం.

## చంద్రమోహనరెడ్డి

ఐదు శాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి నిన్న (30తేది) నెల్లూరు వచ్చారు. 8తేది వరకు జిల్లా అంతా తిరిగి జన్మభూమి పనుల్లో పాల్గొంటారు.

## దుగార్ ఫైనాన్స్ కూడా బోర్డు త్రిప్పనుందా?

ఎంతో స్థిరత్వం, విశ్వాసం, నమ్మకం కల్గిన ఫైనాన్స్ సంస్థగా పేరొందిన దుగార్ ఫైనాన్స్ సైతం కష్టాల్లో పడినట్లు కన్పిస్తూంది. గత రెండేళ్లుగా ఎన్నో ఫైనాన్స్ కంపెనీలు దివాలాతీసి, ప్రజలను నట్టేట ముంచాయి. ఆ దగాకోరు జాబితాలో దుగార్ చేరదనే నమ్మకంతోనే జనం ఇప్పటికీ వారికి డిపాజిట్లు ఇస్తూనే వున్నారు. కాని గత నెలరోజులుగా వారూ డిపాజిట్లు తిరిగి వాపసు చేయలేక పోతున్నారు. డిపాజిటర్లు ఎన్ని సార్లు తిరిగినా రేపు, మాపు అని వాయిదాలు వేస్తూనే వున్నారట. నెల్లూరు బ్రాంచి మేనేజరు కన్పడడం లేదని ఒక ఫిర్యాదు. కృష్ణపట్నంకు చెందిన ధరణికోట రమణయ్య అనే రైతు ఫిబ్రవరి 28తేది నుంచి వారి నుంచి తన డిపాజిట్లు రాబట్టుకోవడానికి కాళ్లరిగేట్లు తిరుగుతున్నాడు. అటువంటి వారు పెద్ద సంఖ్యలోనే వున్నట్లున్నారు. ఏ శుభ ముహూర్తంలోనో ఆఫీసుకు తాళం పెట్టి సిబ్బంది మొత్తం పరారయ్యేట్లు వున్నారని వదంతి. పోలీసులు ముందుగానే జాగ్రత్తపడి, జనం నెత్తిన టోపీ పడకుండా కాపాడడం అవసరం. ఎస్పి గారూ - చురుకుగా చర్య తీసుకోండి!

## భాస్కరరావుకు సేవా పతకం

హైదరాబాదు, కమ్యూనికేషన్స్ పోలీస్ ఎస్పి శ్రీ పి. భాస్కరరావు పోలీసు ఉత్తమ సేవా పతకం పొందారు. సమాచార వ్యవస్థ



నిర్వహణలో ఆయన ప్రతిభకు మెచ్చి, ఈ అవార్డుతో సత్కరించింది ప్రభుత్వం.

భాస్కరరావు నెల్లూరీయుడు; బుచ్చి సమీపంలోని రేబాల గ్రామస్తుడు; అసిస్టెంట్ ఎస్ఐగా వుద్యోగంలో చేరి కేవలం ప్రతిభ, సేవా దృక్పథం, సమర్థతలతో అంచెలంచెలుగా ఎదిగారాయన. ఆయనకు సేవా పతకం రావడం రెండవసారి. 1993లో డిఎస్‌పిగా ఇదే గౌరవం అందుకున్నారు.

భాస్కరరావు గారికి మా అభినందనలు

## రొట్టెల పండగ

హిందు, ముస్లింల సోదర భావానికి చిహ్నంగా జరిగే రొట్టెల పండుగకు మే 9తేదిని ముహూర్తంగా నిర్ణయించారు. కనీసం రెండు లక్షల మంది భక్తులు దర్గా సందర్శిస్తారని అంచనా. ఎండ మండిపోతున్నది; అంత జనానికి గుక్కెడు మంచి నీళ్లయినా ఇవ్వగల్గుతుందా మునిసిపాలిటీ అన్నది సందేహం. అందులోనూ ఛైర్మన్ వూళ్లో వుండడం లేదు. దర్గా నిర్వాహకులుంటే - హుండీలోని డబ్బు లెక్కా పక్కా లేకుండా మూటకట్టుకొని పోవడం తప్ప మరేమీ పట్టించుకోరు. భక్తుల అగచాట్లు తల్చుకొంటే జాలేస్తున్నది.

## వివేక ఢిల్లీ యాత్ర

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానందరెడ్డి ఈ రోజు (1తేది) రాత్రి ఢిల్లీ వెళ్తున్నారు. హడ్కో జాతీయ సమావేశంలో పాల్గొని, 10తేది తిరిగి వస్తారు. బాన్‌వాయేజ్.

## దొంగల భయం

టౌన్‌లో దొంగల భయం జాస్తిగా వుంది. హరనాథపురం, బాలాజీనగర్, దర్గామిట్టలోని కాలనీలలో నిత్యం ఏదో ఒక ఇంట్లో దొంగలు పడుతూనే వున్నారు. పోలీస్‌కు ఫిర్యాదు చేస్తే - సొత్తు పోవడం కాక, మనశ్శాంతి సైతం వుండదనే భయంతో చాలా మంది స్టేషన్‌లకే వెళ్లడం లేదు. పోయింది తిరిగి రాదులే అని సరిపెట్టుకొంటున్నారు.

నెల్లూరు టౌన్ దురదృష్టమేమో కాని - క్రైం సిఐ అనబడే దొరవారు కుర్చీలో కూర్చుంటే లేచి నిలబడలేడు; నిలబడితే తిరిగి కూర్చోలేడు. ఆయన సర్వీసులో ఒక్క దొంగను పట్టుకొన్న దాఖలా వుందా అన్నది సందేహం. అంత పెద్దటౌన్‌ను అటువంటి ఓ బొజ్జగణపయ్యకు అప్పజెప్పడం అన్యాయం.

## గోసుకొండ అమెరికా యాత్ర

ఏఆర్‌టిజి రిటైర్డ్ తెలుగు లెక్చరరు, సాహితీ వనప్పు సేవకుడు, పాండిత్యమంతా లోపల దాచుకొని పైకి అమాయకుడిగా



కన్పించే ప్రతిభా సమన్వితుడు, నొప్పించక తానొవ్వక తప్పించుక తిరిగే వివాద రహితుడు, నిజం చెప్పాలంటే సాహిత్య సేవకు తన చేతిలో ఎప్పుడూ మిగిలేది ఖాళీ పళ్లెం మాత్రమే అయినా కించిత్ బాధపడని అల్పసంతోషి శ్రీ గోసుకొండ వెంకటసుబ్బయ్య అమెరికాకు వెళ్తున్నారు. న్యూజెర్సీలో వున్న తన కుమారుడ్ని చూచి రావడానికి సపత్నీ సమేతంగా విమానమెక్కుతున్నారాయన. సత్‌బ్రాహ్మణ, సదాచార ఛాందసంతో ఇన్నేళ్లు గడిపిన ఆయన నాగరికత వెర్రి తలలు వేసే అమెరికా నుంచి తిరిగి వచ్చి ఏమి చేప్తారో వినాలని వుంది. త్వరగా పోయివచ్చేయండి సార్!

## జనతా జ్యూయలర్స్

నెల్లూరు చిన్నబజారులో జనతా జ్యూయలర్స్ పేరిట కొత్త బంగారు అంగడి ప్రారంభమైంది; ఆనం వివేకానందరెడ్డి రిబ్బను కత్తిరించారు.

తరువాత 7వ పేజీలో


# సంస్మరణ



మా తండ్రి

## పార్లపల్లి శేషయ్య గారు

పరమపదించి 11.5.1998 తేదికి సంవత్సరం పూర్తవుతుంది.

## ప్రథమ వర్థంతి

సందర్భంలో వారి ఆత్మకు శాంతిని కలుగజేయుమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**పి. రాజగోపాలయ్య, బి.ఇ.,**
Executive Engineer (Retd.)
మరియు కుటుంబ సభ్యులు
రామలింగాపురం, నెల్లూరు

# మాటల పాటల మాంత్రికుడు చాటువుల్లో శ్రీనాథుడ్ని మించాడు!

`చాటువులు' అంటే చాలు - మనకు కవిసార్వభౌముడు శ్రీనాథుడు చప్పున స్ఫురిస్తాడు. ఆయన తన దేశాటన అనుభవాలను చాటువులుగా చెప్పి చాటింపు వేశాడు. ముఖ్యంగా ఆయన తన చివరి దశలో చవి చూసిన అష్టకష్టాలను జాలిగొలిపే విధంగా పద్యాల్లో పదిలం చేశాడు. తన పోషకుడు వీరభద్రారెడ్డి మరణించినపుడు చెప్పిన - కాశి ప్వ్వేసు కలిసె వీరారెడ్డి, రత్నాంబరములనే రాయిడిచ్చు; తనకు సంప్రాప్తమైన సంకటాన్ని తలపోసు కొంటూ - "కవిరాజు కంఠంబు కౌగలించెను కదా - పురవీధి నెదురెండ పొగడదండ- "అనే సీసపద్యాలు చదువరుల నేత్రాంచలాలలో కన్నీటి చుక్కలు ఉట్టేటట్లు చేస్తాయి.

తన "ఆత్మకథ"లో ఆత్రేయ కూడా తనకు తటస్థమైన దురవస్థకు దురపిల్లుతూ "చాటువులు" అనే పేరుతోనే పాఠకుల సానుభూతిని చూరగొనే హృద్యమైన మూడు సీసాలు, రెండు తేట గీతులు రాశాడు. పాత జ్ఞాపకాలను తవ్వుకొంటూ, తన గోడును వినిపిస్తాడు.

*ముదునల్లై పుల్లయ్య మూలపడ్డాడయ్య*
*బూతులకెక్కడ పోదునింక?*
*మధుసూదనుడు సినిమాలు తీయుటమానె*
*అన్నపూర్ణనింకేమి అడుగగలను?*
*జగపతి గుండెలు జార్చెను కొంగు బం*
*గారమై యుండెడు ఘనుడెవండు?*
*ఆదుర్తి చేరినా డమర పురంబున*
*కామ్రైతికెవ్వాని నాశయింతు?*
*నరసులను మాట నల్లపూసాయె నేడు*
*చిత్రజగతికి పట్టెను చెదపురుగులు*

**ఆత్రేయ ఆత్మకథాది కృతుల సమీక్షా పరంపర - 7**

**అగ్నిమిత్ర**

*అపర శ్రీనాథుడాత్రేయు డన్నమాట*
*సార్థకంబాయె నా అగచాట్ల వలన.*

ఈ పద్యంలో తెలుగు సినిమాను పట్టి పీడిస్తున్న తెగులును తలచుకొని పొగులు తున్నాడు ఆత్రేయ. మరొక చోట - "ఆనాడు దర్శకులు, నిర్మాతలు ఉత్తమాభిరుచి కలవాళ్లు. ఈ దశాబ్దంలో సినిమా అధోగతికి వెళ్లింది. లక్షలు పెట్టి కోట్లు సంపాదించు కోవాలనే పెట్టుబడిదారీ తత్వం నానాటికీ ప్రబలుతూంది. వాళ్లకు దేశంతో పనిలేదు. ఏం చేస్తే ప్రజలు డబ్బు కురిపిస్తారు, అది ఎంత నీచమైనదైనా చేద్దాం అన్నదే వాళ్ల దృష్టి. "అని నేటి సినిమా పోతున్న పోకిరి పోకిళ్లను ఏకిపారేస్తాడు."

సీస పద్యం మొదటి పాదంలోని "పుల్లయ్య" దర్శక నిర్మాత పి. పుల్లయ్య; ఆయన తీసిన `జయభేరి' చిత్రానికి మాటలు; మిగిలిన పుల్లయ్యగారి చిత్రాలన్నిటికి మాటలు, పాటలు రాశాడు ఆత్రేయ. పుల్లయ్య నోరు బూతుల బుంగ అని ఆయన్నెరిగిన అందరూ చెప్పుకొనేమాట. ఒక చిన్న ఉదాహరణ - విజయగార్డెన్‌లో నాగిరెడ్డి ఒక చిలకను పెంచుతూ ఉండే వారట. ఒకనాడు నాగిరెడ్డి వచ్చేటప్పటికి ఆ చిలక రెండక్షరాల బూతుపలుకుల్ని ధారాళంగా వల్లిస్తున్నదట. విస్తుబోయిన నాగిరెడ్డి గారు తోటమాలిని పిలిచి - "ఇక్కడ - (పంజరం ఉండేచోట) పి. పుల్లయ్య ఏమైనా కూర్చొని వెళ్లాడా? అని ప్రశ్నించాడట. "అవునండీ, ఇప్పటి దాకా పుల్లయ్యగారు, బి.ఎ. సుబ్బారావు గారు, పల్లెటూరి పిల్ల, చెంచులక్ష్మి సినిమాల నిర్మాత ఇక్కడే కూర్చొని మాట్లాడుకొని ఇప్పుడే వెళ్లారు" అన్నాడట తోటమాలి. అదండీ పుల్లయ్య బూతు పురాణం. అంతే కాని, తీసిన

తరువాయి 11వ పేజీలో

# చీపురు త్రిప్పి పెడితే లక్ష్మి ఇళ్లొదిలి వెళ్లిపోతుంది!

కుటుంబంలో స్త్రీకి ప్రధాన పాత్ర వుంది. స్త్రీ మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా, సలక్షణంగా వున్నప్పుడే ఆ కుటుంబం పచ్చగా ఉంటుంది. స్త్రీ శాస్త్ర రహస్యాలు తెలుసుకోవడం వల్ల వ్యక్తిగత, కుటుంబ పరంగా వర్తించే అరిష్టాలను, శాస్త్ర దోషాలను తప్పించ గలుగుతారు.

## చీపురు స్థానం

చీపురు విషయం స్త్రీలకు అప్రధాన విషయంగా కనిపించ వచ్చు. అయితే లక్ష్మీదేవి గృహప్రవేశానికి ఈ అంశం ప్రధానమైనదని వాస్తు శాస్త్రం చెబుతోంది. చీపురు శని దేవత ఆయుధం. కాకి వాహనుడైన శని చీపురు హ్యాండిల్‌ను చేతితో పట్టుకొని కనిపిస్తాడు. ఇళ్లలో చీపురు హ్యాండిల్ పైభాగానికి వచ్చేలా పెట్టాలి. లేకుంటే శని ప్రవేశాన్ని ఆహ్వానించినట్లవు తుంది. లక్ష్మీదేవి ఇటువంటి ఇళ్లలో ప్రవేశించదు. చీపురులను ఎట్టిపరిస్థితులలోనూ ఈశాన్య మూల పెట్టకూడదు. అందువల్ల ఈశ్వరస్థానం అపవిత్రమవు తుంది. చీపురును దక్షిణం, నైరుతిలలో హ్యాండిల్‌పైకి వచ్చేటట్లు పెట్టాలి.

## ఇల్లు శుభ్రం చేయడం!

ఇంటిని చిమ్మటం లేదా తుడవటంలో కూడా `వాస్తు శాస్త్రం' కొన్ని పద్ధతులను సూచిస్తున్నది.

లక్ష్మీదేవి లోనికి రావాలంటే ఇల్లు చాలా శుచిగా, శుభ్రంగా వుండాలి. శాస్త్ర పరంగా ఇంటిని ఈశాన్య మూల నుంచి శుభ్రం చేసుకుంటూ ఆగ్నేయ, వాయవ్యాల మీదుగా నైరుతి స్థానానికి రావాలి. లేదా తూర్పు, ఉత్తరాల గుండా పడమర, దక్షిణాలకు రావాలి. ఈ పద్ధతుల్ని పాటించడం వల్ల ఇంట్లోకి లక్ష్మీ ప్రవేశం సుగమమం అవుతుందని పెద్దలు చెబుతారు.

**వాస్తు సంగతులు**

**ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి**

## బీరువాలు ఏ దిశ వైపు?

బీరువాలు సామాన్యంగా నైరుతిమూల ఉండేటట్లు చూడాలి. నైరుతి రాక్షస స్థానం కాబట్టి అటువైపు బరువు వుండి తీరాలి. చాలా మంది బీరువాలు తూర్పు దిశాభిముఖంగా ఉంచుతారు. తూర్పు అధినాథుడు ఇంద్రుడు. చాలా మందికి కలిసిరాదు. అనుకూలత లేనపుడు తూర్పు వైపుకు పెట్టుకోవచ్చు. అవకాశం వుంటే మాత్రం కుబేరస్థానమైన ఉత్తర దిశాభిముఖంగా బీరువా ముఖాన్ని పెట్టాలి.

కుబేరుడు బాగా నమ్మదగిన వ్యక్తి.

తరువాయి 11వ పేజీలో


మా అభివృద్ధికి కారకుడు, మంచి మనిషి,
వితరణశీలి

**తిక్కవరపు చంద్రమోహన్ రెడ్డిగారు**

జగదేవిపేట, నెల్లూరుజిల్లా

మనమ్మువీడి దైవసన్నిధి చేరి
ఐదు సంవత్సరాలైంది
ఆ దివ్యమూర్తికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

**పంచమ వర్ధంతి 6.5.98 తేది**

వారిని సంస్మరిస్తూ...

**తిక్కవరపు నీరజమ్మ... భార్య**
**మరియు కుటుంబ సభ్యులు**




# స్మృత్యంజలి పితృదేవోభవ



సంఘసేవకులు, ప్రజా సేవకులు

## స్వర్గీయ తిక్కవరపు బాబురెడ్డిగారు

నిర్యాణం 4 మే 1992

**ఆరవ వర్ధంతి 4.5.1998**

సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

డా. టి. సుబ్బరామరెడ్డి, ఎం.పి.,
కుమారుడు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore